This Question Paper contains 4 Printed Pages.

**21T(A)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

*Time : 2 hrs. 45 min.]* *[Maximum Marks : 40*

**సూచనలు:**

1. మీకివ్వబడిన 2 గం॥ 45 ని॥ల సమయంలో 15 ని॥ల సమయం ప్రశ్నపత్రం చదివి, అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో ***Part-A*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
3. ***Part-B*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో వ్రాసి ***Part-A*** కు చెందిన సమాధాన పత్రానికి జతపరచండి.
4. ***Part-A*** లో మూడు సెక్షన్లు *I, II, III* ఉన్నాయి.
5. **సెక్షన్ - III** లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal choice) కలదు.
6. మీకివ్వబడిన **భారతదేశ** పటమును ***Part-A*** సమాధాన పత్రానికి జతచేయండి.

---

## Part - A

***Time : 2 hrs. 15 min.*** ***Marks : 35***

### SECTION - I

*7×1=7*

**సూచనలు:** *(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యాలలో సమాధానం వ్రాయండి.

**1.** నార్కొండాం, బారెన్ దీవులు ఎలా ఏర్పడ్డాయి?


**2.** శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేసే ఏవైనా రెండు కారకాలను పేర్కొనండి.

**3.** సుస్థిరాభివృద్ధి అనగా నేమి?

4. ద్వీపకల్ప నదులు ఎందుకు జీవనదులు కావు?

5. భౌతిక పెట్టుబడికి, నిర్వహణ పెట్టుబడికి మధ్య గల తేడా ఏమిటి?

✱ దిగువ గ్రాఫ్‌ను పరిశీలించి, **6** మరియు **7** ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.




6. ఏ రాష్ట్రంలో ఎక్కువ జనసాంద్రత ఉంది?

7. అరుణాచల్ ప్రదేశ్‌లో జనసాంద్రత ఎందుకు తక్కువగా ఉంది?

## SECTION - II

*6×2=12*

**సూచనలు:** (*i*) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

(*iii*) ప్రతి ప్రశ్నకు 4–5 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

8. 1990 తరువాత మరణశాతం తగ్గటానికి కారణాలు ఏమిటి?


9. భారతదేశానికి హిమాలయాలు ఎందుకు ముఖ్యమైనవి?

10. కాలానుగుణ వలసల గురించి క్లుప్తంగా వ్రాయండి.

11. సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ కరపత్రము తయారు చేయండి.

12. గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు పెంచాల్సిన ఆవశ్యకత గురించి సంబంధిత అధికారికి లేఖ వ్రాయండి.

**13.** దిగువ పటమును పరిశీలించి **(*a*)**, **(*b*)** ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.




**(*a*)** రాజస్థాన్‌లో నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు ప్రవేశిస్తాయి?

**(*b*)** ఋతుపవనాల ఆరంభం అనగా నేమి?

## SECTION - III

*4×4=16*

**సూచనలు:** (*i*) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(*iii*) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా **ఒకదానిని** ఎన్నుకొని సమాధానం వ్రాయండి.

(*iv*) ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

**14.** నేటి కాలంలో అవ్యవస్థీకృత రంగంలో పనిచేసేవారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించుము.

**(లేదా)**

ప్రస్తుతము జాతీయ ఆహార భద్రతా చట్టం ఏ విధంగా అమలౌతోంది?

**15.** క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి, వ్యాఖ్యానించండి.

నీటి వినియోగ యాజమాన్యంలో సామాజిక–ఆర్థిక అంశాలు ఎంతో ముఖ్యమైనవి. ఒక ప్రాంతంలోని వివిధ వర్గాల మధ్య వ్యవసాయం, పరిశ్రమలు, తాగునీరు వంటి రంగాల మధ్య వైరుధ్యాలు ఉన్నాయి.

**(లేదా)**

ప్రపంచీకరణకు ఆర్థిక రంగమే మూలం అని భావించేవాళ్ళు దానికి ఆర్థిక శక్తులు కారణమని, దాని ఎల్లలను అవే నిర్ణయిస్తాయని వాదిస్తారు. రాజకీయాలు కారణం అని భావించే వాళ్ళు ప్రభుత్వ నిర్ణయాల వల్ల ముందుగా ఇది మొదలయ్యిందని అంటారు.

**16.** మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

(*i*) కేరళ (*ii*) ఉదగమండలం

(*iii*) సర్కార్ తీరం (*iv*) మానస సరోవరంలో పుట్టిన ఏదైనా ఒక నది


**(లేదా)**

(*a*) 37°6′ ఉత్తర అక్షాంశం (*b*) నైనిటాల్

(*c*) సాత్పురా పర్వతాలు (*d*) దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం


**17.** (*a*) దిగువ ఇచ్చిన గ్రాఫ్‌ను పరిశీలించి, విశ్లేషించండి.

**గ్రాఫ్ : మూడు రంగాల వాటా – ఉపాధి మరియు స్థూల దేశీయోత్పత్తి 2015-16**




**(లేదా)**

(*b*) దిగువ ఇచ్చిన గ్రాఫ్‌ను పరిశీలించి విశ్లేషించండి.



This Question Paper contains 4 Printed Pages.

# 21T(B)

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 hrs. 45 min.]** **[Maximum Marks : 40**

**గమనిక:** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి ***Part-B*** ప్రశ్నపత్రాన్ని ***Part-A*** జవాబు పత్రానికి జతపరచండి.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 5***

**సూచనలు:**

*1.* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

*2.* ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

*3.* సమాధానాలను ప్రశ్నపత్రంలోనే వ్రాయవలెను.

*4.* దిద్దబడిన, కొట్టివేసి వ్రాయబడిన లేదా చెరిపివేసి వ్రాయబడిన సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

**✱** ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన నాలుగు సమాధానాలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిని సూచించు అక్షరమును ***(A, B, C, D)*** బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (***CAPITAL LETTERS***) రాయండి.

**1.** పశ్చిమ రాజస్థాన్‌లో ఈ తరహా వాతావరణం ఉంటుంది. [ ]

(A) శుష్క

(B) అర్థ శుష్క

(C) మధ్యధరా

(D) ధృవ

2. 1972 నుండి స్థూల దేశీయోత్పత్తిలో ఈ రంగం యొక్క వాటా క్రమేణా తగ్గుతున్నది. [ ]

(A) తృతీయ

(B) పరిశ్రమ

(C) వ్యవసాయం

(D) సేవా

3. పశ్చిమ విక్షోభాలు దీనికి కారణం [ ]

(A) అరేబియా సముద్రంలో తుఫాన్లకు

(B) ఉత్తర భారతదేశంలో ఓ మోస్తరు వర్షపాతానికి

(C) కోరమాండల్ తీరంలో అధిక వర్షపాతానికి

(D) భారతదేశ పశ్చిమ తీరంలో ఉష్ణోగ్రతల మార్పునకు

4. ఈ నది రెండు నదుల కలయిక [ ]

(A) బ్రహ్మపుత్ర

(B) సింధూ

(C) గంగా

(D) గోదావరి

5. మహానగరాలలో జనాభా [ ]

(A) 5000 నుంచి ఒక లక్ష వరకు

(B) ఒక లక్ష నుంచి పది లక్షల వరకు

(C) పది లక్షల నుంచి ఒక కోటి వరకు

(D) ఒక కోటికి మించి

6. వ్యవసాయ కార్యకలాపానికి ఉదాహరణ [ ]

(A) దుకాణాల నిర్వహణ

(B) రవాణా

(C) నూర్పిడి చేయడం

(D) గనుల త్రవ్వకం

7. ఆర్థిక సరళీకృత విధానంలో ప్రభుత్వము [ ]

(A) ఎక్కువ పరిమితులను విధిస్తుంది.

(B) తక్కువ పరిమితులను విధిస్తుంది.

(C) ఎగుమతులను నిషేధిస్తుంది.

(D) దిగుమతులను నిషేధిస్తుంది.

8. వర్షాధార ప్రాంతంలో దీనిని అనుసరించరు. [ ]

(A) పంట మార్పిడి

(B) వర్షపు నీటి నిల్వ

(C) చిరుధాన్యాల సాగు

(D) వరి సాగు

9. భారత ఆహార సంస్థ ఇది చేస్తుంది. [ ]

(A) ఆహార ధాన్యాల కొనుగోలు

(B) కనీస మద్దతు ధర ప్రకటన

(C) రైతులకు విత్తనాల సరఫరా

(D) వ్యవసాయానికి నిధులు కేటాయించడం

10. భారత సుప్రీం కోర్టు వెలువరించిన అనేక ఆదేశాల ప్రకారము "ప్రజా రవాణా" వాహనాలన్నీ ఉపయోగించవలసిన ఇంధనం [ ]

(A) డీజిల్

(B) పెట్రోల్

(C) పీడనానికి గురిచేసిన సహజ వాయువు (CNG)

(D) కిరోసిన్